

లోహన్స్ (వెంకటేశ్వరస్వామిగా)

మెరిపించారు.. మురిపించారు!

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: ధైర్యానికి ప్రతీక ఝాన్సీలక్ష్మిబాయ్, అగ్గిపిడుగు అల్లూరి, కేరళకుట్టి, అవతార్, వెంకటేశ్వర స్వామి, మహాలక్ష్మిదేవి, సైంటిస్ట్, ఆర్మీ ఆఫీసర్ ఇలా అనేక వేషధారణలతో చిన్నారులు ఆకట్టుకున్నారు. ట్రాఫిక్ జాగ్రత్తలపై కొందరు, పచ్చదనం-పరిశుభ్రంపై మరికొందరు, ప్లాస్టిక్ ప్రమాదంపై ఇంకొందరు స్ఫూర్తిదాయక నమూనాలతో ఆకట్టుకున్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం సిటీక్లబ్ వేదికపై ప్రదర్శించేందుకు ముందస్తు కార్యక్రమంగా శుక్రవారం ఇక్కడి ప్రైవేటు కళాశాలలో జిల్లాస్థాయి బాలల ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా విచిత్రవేషధారణ, నృత్యాల పోటీ నిర్వహించారు. ఎంపికైన విజేతలు బాలల దినోత్సవ వేదికపై తమ ప్రతిభ ప్రదర్శించి బహుమతులు అందుకోనున్నారు. పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు డీజీనాథ్, నాయకులు ఎం.ఎస్.ప్రసాద్, అల్లు అప్పారావు తదితరులు పర్యవేక్షించారు.



వివిధ వేషధారణల్లో చిన్నారులు



ఆర్న (ఝాన్సీలక్ష్మిబాయ్‌గా)



కుస్మంత్ కార్తికేయ (అగ్గిపిడుగు అల్లూరి)



మోక్షజ్ఞ (కేరళ కుట్టి)

ఉత్తమ పంచాయతీకి రూ.కోటి బహుమతి

కశింకోట, న్యూస్‌టుడే: జాతీయ అవార్డుకు ఎంపికయ్యే ఉత్తమ పంచాయతీకి రూ.కోటి బహుమతి అందుతుందని కేంద్ర బృంద ప్రతినిధులు జి.వినోద్‌కుమార్, ఎస్.కె.శర్మ చెప్పారు. కశింకోట మండలం జి.బీమవరం జాతీయ ఉత్తమ పంచాయతీ పోటీకి ఎంపికైన విషయం తెలిసిందే. కేంద్ర, రాష్ట్ర బృందాలు శుక్రవారం ఈ పంచాయతీని సందర్శించాయి. కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన స్టాళ్లను, ఉద్యోగుల జాబ్ చార్ట్‌ను పరిశీలించారు. సుస్థిరాభివృద్ధి, గుడ్ గవర్నెన్స్‌లో ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపికైందని పేర్కొన్నారు.



కేంద్ర బృందానికి పంచాయతీ సేవలను వివరిస్తున్న రాష్ట్ర బృంద ప్రతినిధి

పంచాయతీ ఎన్నికలకు పటిష్ఠ బందోబస్తు

నక్కపల్లి, న్యూస్‌టుడే: పంచాయతీ ఎన్నికల్లో పటిష్ఠ బందోబస్తు చర్యలు చేపట్టనున్నట్లు ఎస్పీ తుహిన్‌సిన్హా చెప్పారు. హెటెరో యాజమాన్య కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులతో నక్కపల్లిలో నిర్మిస్తున్న పోలీసు స్టేషన్ భవనాన్ని శుక్రవారం పరిశీలించారు. మూడు దశల్లో పంచాయతీ ఎన్నికలు ఉండటంతో బందోబస్తుకు ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక గ్రామాలను గుర్తిస్తున్నట్లు చెప్పారు. డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐలు మురళి, రామకృష్ణ, ఎస్సై సన్నిబాబు వెంట ఉన్నారు.



మ్యాప్ పరిశీలిస్తున్న ఎస్పీ తదితరులు

పండగ పూట నిండుప్రాణాలు జలసమాధి

చోడవరం, న్యూస్‌టుడే: నాగులచవితి సందర్భంగా పుట్టలో పాలు పోసేందుకు అందరూ సిద్ధమవుతున్న వేళ.. శారదా నదిలో మునిగి ఇద్దరు ప్రాణాలు కోల్పోయిన ఘటన చోడవరం మండలం గోవాడ గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలిలా.. గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు సేనాపతి అప్పారావు (54), ఏడువాక నూకరాజు (45) ఉదయాన్నే చవితి పూజకు అవసరమైన సామగ్రి సమకూర్చుకున్నారు. శారదా నదిలో స్నానం చేశాక పుట్ట వద్దకు వెళ్లాలని భావించారు. ఈ క్రమంలో ఎప్పటి మాదిరిగానే శుక్రవారం ఉదయం వారు నిత్యం స్నానాలు చేసే రేవులోకి దిగారు. ఆ ప్రదేశానికి సమీపంలో ఊబి ఉండడంతో క్షణాల్లో వారు సుడిలో చిక్కుకుపోయారు. గమనించిన గ్రామానికి చెందిన సేనాపతి స్వామి (సోను) వారిని ఆదుకునేందుకు తువ్వాలు అందించగా.. ఆయన కూడా ప్రమాదంలో చిక్కుకున్నారు. వేరొక రైతు సోనును క్షణాల్లో బయటకు లాగి ఆదుకున్నాడు. అప్పారావు, నూకరాజు నీటిలో మునిగిపోయారు.

★ అప్పారావు ఎడ్ల బండితో ఇసుక అమ్ముకుంటూ జీవనం సాగిస్తుంటాడు. అతడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. నూకరాజు ప్రైవేటు పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తుండగా.. భార్య, ఇద్దరు కొడుకులు ఉన్నారు. చవితి పూజ సంతోషంగా చేసుకోవాలని సిద్ధపడుతుండగా ఈ దుర్ఘటన జరిగిందంటూ కుటుంబీకులు బోరున విలపించారు. గ్రామపెద్దలు ఏడువాక సత్యారావు, ఏడువాక లక్ష్మణరావు, అల్లం రామ అప్పారావు, బేరా సత్యారావు, అర్జున తదితరులు బాధిత కుటుంబాలను ఓదార్చి మృతదేహాలను నదిలో నుంచి తీయించడంలో సహకరించారు. ఈ దుర్ఘటన ఉదయం 9 గంటలకు జరగ్గా.. మధ్యాహ్నం రెండు గంటల తరవాత గ్రామానికి చెందిన ఈతగాళ్ల సాయంతో మృతదేహాలను బయటకు తీశారు. చోడవరం అగ్నిమాపక సిబ్బంది విశాఖలోని భాగస్వామ్య సదస్సుకు వెళ్లడంతో అనకాపల్లి విపత్తు సహాయక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ అప్పలరాజు పేర్కొన్నారు.





అప్పారావు, నూకరాజు (పాతచిత్రాలు)

అందొచ్చిన బిడ్డలు అందని లోకాలకు.. స్తంభాన్ని కారు ఢీకొని ఇద్దరు యువకుల మృతి

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: వారంతా ఒకే గ్రామానికి చెందిన యువకులు. నాగుల చవితికి కుటుంబ సభ్యులతో కలిసి పుట్ట వద్ద పూజలు చేశారు. భోజనాలు చేసి కారులో రేవుపోలవరం తీరానికి వెళ్లారు. అక్కడి నుంచి తిరిగి వస్తుండగా జరిగిన ప్రమాదంలో ఇద్దరు మృతిచెందగా, నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఎస్.రాయవరం మండలం కొత్తపోలవరం సమీపంలో శుక్రవారం మధ్యాహ్నం కారు అదుపుతప్పి విద్యుత్తు స్తంభాన్ని ఢీకొట్టి బోల్తా పడింది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన కొర్ని శ్రీను (24), కురందాసు శ్రీను (25), దుర్గాప్రసాద్, అశోక్, అప్పలరాజు, బొట్టా సురేంద్ర మరో ఆరుగురు స్నేహితులతో కలిసి రెండు కార్లలో రేవుపోలవరం తీరానికి వెళ్లారు. అక్కడి నుంచి కార్లలో గుర్రాజుపేట బయలుదేరారు. సురేంద్ర నడుపుతున్న కారు కొత్తపోలవరం సమీపంలోని కల్వర్టు వద్ద అదుపుతప్పి రోడ్డు పక్కనున్న స్తంభాన్ని ఢీకొని బోల్తా పడింది. కారు వెనుక సీట్లో కూర్చున్న కొర్ని శ్రీను, కురందాసు శ్రీను తలలకు, మిగతా నలుగురికి గాయాలయ్యాయి. మరో కారులో ఉన్న స్నేహితులు, స్థానికులు కారులో ఇరుక్కుపోయిన ఆరుగురిని బయటకు తీసి నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు కొర్ని శ్రీను, కురందాసు శ్రీను మృతిచెందినట్లు ధ్రువీకరించారు. దుర్గా ప్రసాద్ పరిస్థితి విషమంగా ఉండగా అశోక్, అప్పలరాజు, బొట్టా సురేంద్రను ప్రథమ చికిత్స అనంతరం అనకాపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఒకే గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు మృతిచెందడం, మరో నలుగురికి తీవ్రగాయాలు కావడంతో ఆసుపత్రి ఆవరణంతా జనాలతో నిండిపోయింది. మృతుల బంధువుల రోదనలు మిన్నంటాయి. కొర్ని శ్రీను డిగ్రీ పూర్తి చేసి ప్రస్తుతం కొబ్బరికాయల వలుపు పనులకు వెళ్తున్నాడు. కురందాసు శ్రీను నక్కపల్లి మండలం సారిపల్లిపాలెంలోని వాటర్ ప్లాంట్‌లో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్ చెప్పారు.

హోంమంత్రి దిగ్భ్రాంతి: రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతిచెందడంపై హోంమంత్రి వంగలపూడి అనిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన యువకులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.





కొర్ని శ్రీను, కురందాసు శ్రీను (పాతచిత్రాలు)

ప్రత్యేక ఆకర్షణగా తోలుబొమ్మలాట

విశాఖపట్నం, న్యూస్‌టుడే: ప్రాచీన సంప్రదాయ కళారూపమైన తోలుబొమ్మలాట సీఐఐ భాగస్వామ్య సదస్సులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన ఏడోతరం తోలుబొమ్మలాట కళాకారుడు సింధే శివ తన కళా నైపుణ్యాన్ని ప్రదర్శించి సందర్శకులను ఆకట్టుకుంటున్నారు. సదస్సులో లేపాక్షి హస్తకళల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలో తోలుబొమ్మలాట కళకు ప్రత్యేక స్థానం కల్పించారు. వీటితోపాటు తోలుతో తయారు చేసిన ఫ్లోర్ ల్యాంపులు, తోరణాలు, ఇతర అలంకరణ వస్తువులు లేపాక్షి ద్వారా మార్కెటింగ్ చేస్తున్నారు. ★ మేక తోలుతో బొమ్మలను కళాకారులు తయారు చేసి వాటికి సహజ రంగులను అద్ది తీర్చిదిద్దుతారు. రామాయణం, మహాభారతం వంటి ఇతిహాసాలను తెర వెనుక తోలుబొమ్మలను కదిలిస్తూ ప్రదర్శించడం ఈ కళ ప్రత్యేకత. 'తోలుబొమ్మలాటకు భౌగోళిక గుర్తింపు (జీఐ) లభించింది. తరతరాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయ కళను పరిరక్షించడానికి జాతీయ, అంతర్జాతీయ వేదికల ద్వారా మరింత మందికి పరిచయం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం' అని సింధే శివ తెలిపారు.



తొమ్మిది అడుగుల తోలుబొమ్మతో సింధే



బీచ్‌రోడ్డులో అగ్నిప్రమాదం

విశాఖపట్నం, న్యూస్‌టుడే: నగరంలో జరుగుతున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుకు హాజరైన అతిథులు బస చేసిన రాడిసన్ బ్లూ రిసార్ట్ పక్కన శుక్రవారం మధ్యాహ్నం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. నాగుల చవితి సందర్భంగా భక్తులు పుట్టల వద్ద పూజలు చేసి బాణసంచా కాల్చడంతో నిప్పురవ్వలు పడి రిసార్ట్ ప్రహరీని ఆనుకుని ఉన్న ఎండిన చెట్లు, కొమ్మలకు మంటలు అంటుకున్నాయి. సుమారు గంటకుపైగా మంటలు చెలరేగడంతో బీచ్‌రోడ్డులో వెళ్లే పర్యాటకులు ఆందోళనకు గురయ్యారు. కొద్ది సేపటి అనంతరం మంటలు అదుపులోకి వచ్చాయి. మరోవైపు బీచ్‌రోడ్డులో ఐటీ సెజ్ కూడలి దాటిన అనంతరం ఎర్రిమాంబ అమ్మవారి ఆలయం పరిసర ప్రాంతాల్లో భక్తులు బాణసంచా కాల్చడంతో మంటలు వ్యాపించాయి. అక్కడ తాటిచెట్లు, ఎండిన ఆకులు ఎక్కువగా ఉండటంతో మంటలు పెద్ద ఎత్తున ఎగిసిపడ్డాయి. స్థానికుల సమాచారంతో అగ్నిమాపక సిబ్బంది శకటంతో అక్కడికి చేరుకుని మంటలను అదుపు చేశారు.



మంటలను అదుపు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

కిసాన్ మహాసభలకు ఆహ్వానం

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: ఈనెల 15 నుంచి 26 వరకు తెలంగాణలో జరిగే అఖిల భారత కిసాన్ మహాసభలకు మండలంలో తిమ్మరాజుపేటకు చెందిన ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు ఎన్నికయ్యారు. దేశవ్యాప్తంగా 1.7 కోట్ల మంది సభ్యత్వం కలిగిన కిసాన్ మహాసభకు ఎన్నిక అవ్వడంతో ఆనందంగా ఉందని ఆయన శుక్రవారం తెలిపారు. నాలుగేళ్లగా రైతు గిట్టుబాటు, తుపాను నష్టపరిహారం, రైతులకు ఫసల్ బీమా వర్తింపజేయాలని, స్మార్ట్‌మీటర్లు వద్దని మహాసభ ఆధ్వర్యంలో ఉద్యమాలు జరిగాయని ఆయన గుర్తుచేశారు. జిల్లా సమస్యలను మహాసభలో ప్రస్తావిస్తానని పేర్కొన్నారు.

పాలాల్లోకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు

దేవరాపల్లి, న్యూస్‌టుడే: అడ్డంగా వచ్చిన ద్విచక్ర వాహనదారుడిని తప్పించే క్రమంలో బస్సు అదుపు తప్పి పొలాల్లోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ప్రయాణికులంతా సురక్షితంగా బయట పడడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. వివరాలిలా.. 12డి నంబరు ఆర్టీసీ బస్సు శుక్రవారం మధ్యాహ్నం దేవరాపల్లి నుంచి విశాఖపట్నం వెళ్తుండగా గుడిపాల కూడలి వద్ద ఓ ద్విచక్ర వాహనదారుడిని తప్పించే క్రమంలో బస్సు పొలాల్లోకి దూసుకెళ్లి ఆగింది. దాంతో బస్సులోని 32 మంది ప్రయాణికులు సురక్షితంగా బయట పడ్డారు. బస్సు ఏమాత్రం మరికొంత ముందుకు వెళ్లినా సమీప నేలబావిలో పడేదని స్థానికులు పేర్కొన్నారు. ఆ సమయంలో తామంతా ప్రాణభయంతో కేకలు వేశామని ప్రయాణికురాలు దేముడమ్మ తదితరులు తెలిపారు. డ్రైవర్ సంతోష్ చాకచక్యంగా బస్సును అదుపు చేయడం వల్ల స్వల్ప గాయాలతో బయట పడ్డామన్నారు. ఈ ఘటనలో బస్సుకు అడ్డంగా వచ్చిన ద్విచక్ర వాహనదారుడు దేవరాపల్లి మండలం ముషిడిపల్లి శివారు రావాడపాలేనికి చెందిన రావాడ పాలవెల్లి (40) తలకు, ఎడమ కాలికి తీవ్ర గాయాలయ్యాయి. అతడిని 108 వాహనంలో కె.కోటపాడు ఆసుపత్రికి తరలించారు. దేవరాపల్లి, వేపాడ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు నమోదు చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



ప్రమాదానికి గురైన బస్సు

ఎన్ఎంఎంఎస్ నమూనా పరీక్షకు ఏర్పాట్లు

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: జాతీయ ప్రతిభా ఉపకార వేతన (ఎన్ఎంఎంఎస్) నమూనా పరీక్షకు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు దిబ్బిడి జడ్పీ ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు, స్పందించే హృదయం ఛారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు ఎ.వి.ఎన్‌మూర్తి తెలిపారు. ట్రస్టు ఆధ్వర్యంలో ఈనెల 15న ఉమ్మడి విశాఖ జిల్లాలోని మునగపాక, కశింకోట, మాకవరపాలెం, నక్కపల్లి, నడుపూరు జడ్పీ ఉన్నత పాఠశాలలతో పాటు వీరవిల్లి అగ్రహారం సృజనవాణి కేంద్రంలో ఈ పరీక్ష జరగనుందని చెప్పారు. మొత్తం 1500 మంది విద్యార్థులు ఈ పరీక్ష రాసేందుకు దరఖాస్తు చేసుకున్నారని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్‌పై అవగాహన కల్పించి, వారిలో పోటీతత్వాన్ని పెంపొందించాలన్న లక్ష్యంతో ఈ నమూనా పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆరోజే ఫలితాలు ప్రకటించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను బహుమతులతో ప్రోత్సహిస్తామన్నారు. స్పందించే హృదయం ఛారిటబుల్ ట్రస్టు 2010వ సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల విద్యాభివృద్ధికి వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

పోక్సో కేసులో యువకుడి అరెస్టు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: బాలికపై వేధింపులకు పాల్పడిన రావికమతానికి చెందిన యువకుడు విజయ్‌కుమార్‌ను పోక్సో కేసులో అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరిచినట్లు పరవాడ డీఎస్పీ మోహనరావు చెప్పారు. తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థిని వెంటపడుతూ నిందితుడు వేధిస్తున్నాడని బాలిక తండ్రి ఈనెల 12న పోలీసులకు ఫిర్యాదు చేశారు. అచ్యుతాపురం సీఐ చంద్రశేఖరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	109	100
లైవ్	136	120
డ్రెస్‌డ్	211	210
స్కిన్‌లెస్	238	220

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ నిరంజన్ దొర (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం.8895144004, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 89858 67892

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు లాంఛనంగా స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తిఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా ఫున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత(లు) : శ్రీ బోరా శ్రీనివాసరెడ్డి, తండ్రి : లేటు బి. అప్పల రెడ్డి, #53-17-9/1, ఎన్‌హెచ్-5 రోడ్డు, దయారామ్ స్వీట్స్ ప్రక్కన, మద్దిలపాలెం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530013. శ్రీమతి నిమ్మకాయల శ్రీదేవి, తండ్రి : శ్రీ ఎన్. వెంకట రమణ, అలియాస్ శ్రీమతి బోరా శ్రీదేవి, భర్త : బోరా శ్రీనివాసరెడ్డి, ఇ.నెం.53-17-9/1, ఎన్‌హెచ్-5 రోడ్డు, దయారామ్ స్వీట్స్ ప్రక్కన, మద్దిలపాలెం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530013. డిమాండ్ నోటీసు తేది: 17-09-2020

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం: తేది.15-09-2020 నాటికి రూ.1,29,30,445.45 పై + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

ప్రస్తుత బకాయి మొత్తం: తేది.10-11-2026 నాటికి రూ.2,12,34,765.87 పై + తేది.11.11.2026 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

షెడ్యూల్ ఆస్తి వివరములు:

సేల్ డీడ్ నెం.5904/2006, తేది.16.10.2006 ప్రకారం శ్రీమతి నిమ్మకాయల శ్రీదేవి అలియాస్ శ్రీమతి బోరా శ్రీదేవి, తండ్రి : శ్రీ ఎన్. వెంకట రమణ గారిచే తనఖా పెట్టబడిన స్థిరాస్తి : తూర్పు గోదావరి జిల్లా, తుని సబ్ రిజిస్ట్రీ, తుని మున్సిపల్ ఏరియా, వీరవరం, పట్టా నెం.79, సర్వే నెం.181/2ఎ లోని 4186.6 చ.గజాల విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి రిజిష్టర్డు సేల్ డాక్యుమెంట్ నెం.5904/2006, తేది.16.10.2006 ప్రకారం శ్రీమతి నిమ్మకాయల శ్రీదేవి, తండ్రి : శ్రీ ఎన్. వెంకట రమణ గారికి చెందినది. హద్దులు : తూర్పు : చక్కా వరహాలమ్మ గారి భూమి, దక్షిణం : బైపాస్ రోడ్డు, పడమర : ఎమ్. గురుమూర్తి & ఎ. సోమన్న గార్ల భూమి, ఉత్తరం : పుంత మరియు ఆ తర్వాత కొండ.

రిజర్వు ధర : రూ.2,64,00,000/- ధరావత్తు : రూ.26,40,000/- బిడ్ పెంపుదల : రూ.1,00,000/-

ఇ-వేలం తేదీ : 30-11-2026 సమయం : ఉ॥ 11.00 గంటల నుండి సా॥ 04.00 గంటల వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది: 16-11-2026 నుండి 29-11-2026 వరకు ఉ॥10.00 గంటల నుండి సా॥ 04.00 గంటల వరకు

గమనిక : ఋణగ్రహీత/హామీదారు డి.ఆర్.టి, విశాఖపట్నం నందు ఎస్.ఎ.నెం.522/2023 దాఖలు చేసినారు. కానీ, స్టే లేదు.

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీస్ ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & బోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.com ను సంప్రదించండి.

2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.

గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం తేదీలోపు PSB Alliance యొక్క వెబ్‌సైట్ https://baanknet.com నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను.

గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

తేది:10-11-2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

EENADU eClassifieds

AUTO

VEHICLES FOR SALE

Vehicles for Sale. 2015, 2016 Model SML S7 50 Seater School Buses, 2017 Model Eicher Starline 50 Seater School Buses, 2019 Model Eicher 45 Seater Staff Bus, 2022 Model Eicher 40 Seater Staff Buses. Call: 9642259999, 7992599999.

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

REAL ESTATE

GENERAL

సిటీలిమిట్స్‌లో ఉన్న పాతబిల్డింగ్స్ & ఖాళీస్థలంలు 100గజాలు నుండి 200గజాలోపు 10 ఫీట్ రోడ్ ఉన్నా పర్వాలేదు. డెవలప్‌మెంట్‌కి కావలెను. 4 Flats ఇవ్వగలం. 9866642977.

FLAT FOR SALE

BEACH ROAD

Ultra Luxury Ready to occupy. 3 BHK Flats for Re Sale (Investor) at Fortune Beach Front, RK Beach, beside Novotel Hotel, Visakhapatnam. ✆ 9490897873

MADHURAWADA

Ready to Occupy 2BHK S/F New Flat at Madhurawada Cricket Stadium, 1152 Sft + 80 Sft. Car Parking, 2nd Floor. ✆ 9966838240

MURALINAGAR

2 BHK (1175 Sft) Flat for Sale, F4, Sri Lakshmi Ganesh Nilayam, Kalinganagar, Madhavadhara, Vizag. ✆ 8309777052.

SHEELANAGAR

New 2BHK Flat for Sale at Sheelanagar @41 Laks, car parkg, lift availbe, near by kims hosptal Road. ✆ 9866321992

GENERAL

Banjara Hills, Rd.No.12, 5BHK, G.Flr, Semi-Furn, New Apt, Ready to Move, with vast, 3615 Sft. Ph: 9542838565.

A brand new 2 BHK flat in Endada for sale. Ready to Occupy. Owner Contact: 7893503632.

HOUSE FOR SALE

GENERAL

Villa for Sale G+2 4BHK, 4000 Sft. Villa, 235 SqYards, Lift, 2 Car Parking. Nr.: Novotel, Maharanipeta, VSP. Contact:8333820202.

PLOT FOR SALE

ANANDAPURAM

ఆఫర్.. పాత ధరలో ఆనందపురం గూగుల్ డేటా సెంటర్‌కు దగ్గర్లో VMRDA & RERA అప్రూవ్డ్‌తో విల్లా ప్లాట్లు పాత ధరలో అమ్మకము. సంప్ర: 8883375999.

BHEEMILI

SITES FOR SALE
3388 Sqyds. VUDA Approved Plot, North-West Corner, Compound Wall With Gate, BEACH ROAD.
PCR Layout Vuda Approved Plots With Excellent developments. D.R. PALEM, Nr. BHOGAPUARM Air Port.
✆ 9848877544

BHOGAPURAM

Bhogapuram NH Facing 100% Commercial Plots & Thagarapuvalasa Y Jn. Plot for Sale with VMRDA Approved. Owner 9866844433.

భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ దగ్గర్లో పుత్రజయ లేఔట్లో స్విమ్మింగ్‌పూల్, క్లబ్‌హౌస్, విల్లాస్‌తో, కమర్షియల్ సైట్స్ &